
# శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నసినీ హీరో కిరణ్ అబ్బవరం

**విశ్వంభర, భద్రాచలం:**

భద్రాచల క్షేత్రంలో వెలసిన ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ప్రముఖ తెలుగు సినీ హీరో కిరణ్ అబ్బవరం నూతన సంవత్సర తొలి రోజున శ్రద్ధాభక్తులతో దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థానం అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర?కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మూలవిరాట్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య అనుగ్రహం తనకు, తన కుటుంబానికి, అలాగే తన సినీ ప్రయాణానికి ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం ప్రసాదంగా అందజేశారు. ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపిన ఆయన, భద్రాచల క్షేత్రం కలిగిన ఆధ్యాత్మిక శక్తి, ప్రశాంత వాతావరణం తన మనసుకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. గోదావరి తీరంలో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం భక్తుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని, ఇక్కడికి వచ్చిన ప్రతిసారి కొత్త ఉత్సాహం, ఆత్మవిశ్వాసం లభిస్తుందని కిరణ్ అబ్బవరం పేర్కొన్నారు. సినీ రంగంలో తనకు లభించిన విజయాలన్నీ దైవకృప ఫలితమేనని, భవిష్యత్తులో కూడా మంచి సందేశాత్మక చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. హీరో దర్శన సమాచారం తెలిసిన వెంటనే ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని ఆయనను చూసేందుకు ఆసక్తి చూపించారు. అభిమానులతో సానుకూలంగా మాట్లాడిన కిరణ్ అబ్బవరం, భక్తుల ప్రేమాభిమానాలు తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని అన్నారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు



పాల్గొన్నారు. ప్రముఖ సినీ హీరో దర్శనంతో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం నూతన సంవత్సర రోజున మరింత ఆధ్యాత్మిక కాంతితో వెలుగొందిందని భక్తులు అభిప్రాయపడ్డారు.

## కన్నుల విందుగా అయ్యప్ప పడిపూజ

**విశ్వంభర, పెద్ద శంకరంపేట:**



అయ్యప్ప పడిపూజ మహోత్సవం పెద్ద శంకరంపేట పట్టణంలోని విట్టలేశ్వర మందిరంలో కన్నుల విందుగా జరిగింది నరేష్‌గురు స్వామి పదో 18వ సంవత్సరం అయ్యప్ప మాలలు పూర్తిచేసుకున్న సందర్భంగా 18వ పడిపూజ గురు స్వామి రామ చంద్రాచారి ఆధ్వర్యంలో పనుల విందుగా జరిగింది ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట మండల అయ్యప్ప సమాజం తరపున 18వ గురుస్వామి నరేష్ స్వామికి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతను కల్పిస్తుందని అన్నారు ఈ ప్రాంతంలో 1990 నుండి అయ్యప్ప మాలధారణ ప్రారంభమై నేటి వరకు విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు ముఖ్యంగా ఈ ప్రాంతంలో యువకులు అయ్యప్ప మాలపట్ల ఆకర్షితులై ప్రతి సంవత్సరం మాలలు వేసుకుంటూ ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవలో కూడా పాలుపంచుకోనడం అభినందనీయమని అన్నారు పడిపూజ అనంతరం గురుస్వాములు పాండు గౌడ్ రాజు శ్రీహరి సాయిరాం సురేంద్ర సన్నీ ఇలా ఆధ్వర్యంలో భజన కార్యక్రమం కనుల విందుగా సాగింది ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడికి పోటెత్తిన జనం

**విశ్వంభర, మహబూబాబాద్:**



మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని సాయిబాబా దర్శనం కొరకు ఉదయం 6 గంటల నుండి, బారులు తీరిన ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా మొదటి గురువారం కావడం విశేషంగా భావించి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సంవత్సరం కాలం పాటు మా కోరికలు మాకు శుభాలు జరగాలని భక్తులు కోరుకున్నారు.

# వైద్యం వికటించి ఉపాధ్యాయురాలి మృతి

### -మనోరమ ఆసుపత్రిలో ఘటన
### -ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన, చెప్పులు, రాళ్లతో దాడి

**విశ్వంభర, నిజామాబాద్:**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మనోరమ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో దారుణం చోటుచేసుకుంది. చికిత్స పొందుతూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కాశమణి (45) మృతి చెందింది. ఈసంఘటన గురువారం మధ్యాహ్నంవెలుగులోకి వచ్చింది. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కు చెందిన కాశమణి (45) ప్రభుత్వ ఉపాధ్యాయురాలి గా పనిచేస్తున్నారు. డిసెంబర్ 31న ప్లేట్ లెట్స్ కౌంట్ తగ్గడంతో అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలోని మనోరమ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికీ తరలించారు. బుధవారం వరకు ఆరోగ్య రీత్యా కోలుకుంటున్న కాశమణి గురువారం ఆకస్మికంగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఒక్కసారిగా షాక్ కు గురైన కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. వైద్యులపై శాపనార్థాలు పెడుతూ ఆస్పత్రి ఎదుట బైఠాయించి, చెప్పులు రాళ్లతో దాడి చేశారు. మృతురాలి బంధువుల ఆందోళనతో ఆస్పత్రి యజమాన్యం వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేశారు. చివరకు చర్చలు



జరిపి కేసు లేకుండా రాజీ పద్ధతిలో వివాధం పరిష్కరించుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలి ప్రాణం కు రెండు లక్షల రూపాయలు ఖరీదు కట్టి మృతదేహాన్ని పంపించారు. మృతురాలు కాశమణికి భర్తతో పాటు బాబు పాప ఉన్నారు. వైద్యం సరిగ్గా చేయలేక తమ కుటుంబానికిఆసుపత్రి యాజమాన్యం తీవ్ర అన్యాయం చేసిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం రోజు కాశమణి ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధితులు ఎలాంటి ఫిర్యాదు చేయకపోవడంతో పోలీసులు అక్కడి నుండి వెళ్ళిపోయారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

**విశ్వంభర, న్యూస్, పెద్ద శంకరంపేట:**



ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నారాయణకే ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు గురువారం ఎమ్మెల్యే నివాస గృహంలో పీఆర్టీయూ టీఎస్ సంఘం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలపై అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కూడా తమ విధుల పట్ల నిబద్ధత పనిచేసే విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట మండల పిఆర్టియు టిఎస్ సంఘ అధ్యక్షులు గోపి ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ మెదక్ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విట్టల్ మండల పిఆర్టియు టీఎస్ గౌరవాధ్యక్షులు రాములు ప్రవీణ్ సంతోష్ సుజిత్ తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యావేత్తలు

**విశ్వంభర, బషీర్ బాగ్:**



రాష్ట్రంలోని విద్యావేత్తలు, మేధావులు రాష్ట్ర గవర్నర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విషయాన్ని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. రాజనారాయణ ముదిరాజ్ నేడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రజా కేంద్రిత పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తూ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు మహిళలు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ముందుకు సాగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మరియు విద్యావేత్త శ్రీ మహమ్మద్ అక్తర్ షరీఫ్ మాట్లాడుతూ, ఐక్యతతో, ఆశావహ దృక్పథంతో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ ఫోరం రాష్ట్ర కోశాధికారి మరియు విద్యావేత్త శ్రీ అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే సంవత్సరంగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ ఫోరం కార్యవర్గ సభ్యులు ముబాషిర్ మొహియుద్దీన్ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధిని అందించాలని ఆకాంక్షించారు.

## రంగారెడ్డి జిల్లా పదవ అదనపు కోర్టు రాజేంద్రనగర్‌కు తరలింపు

**విశ్వంభర, రంగారెడ్డి:**

రంగారెడ్డి జిల్లా కోర్టులో కొనసాగుతున్నటువంటి పదవ అదనపు కోర్టును రాజేంద్రనగర్ కు తరలించాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే పదవ అదనపు జిల్లా కోర్టు సిబ్బంది ని రాజేంద్రనగర్ కు తరలించాలని తెలియజేశారు. ఈనెల ఏడవ తారీఖు నుండి కోర్టు రాజేంద్రనగర్ లోనే పనిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కర? కుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

## సమిష్టిగా అభివృద్ధి చేసుకుందాం

**విశ్వంభర,ఇనుగుర్తి:**




నూతనంగా ఏర్పడిన మండల కేంద్రం ఇనుగుర్తి ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని కొత్తగా ఎన్నికైన ఇనుగుర్తి సర్పంచి తమ్మడపల్లి కుమార్ ఆధ్వర్యంలో ఉపసర్పంచి,వార్డు సభ్యులు అధికారుల వద్ద ఆకాంక్షించారు. స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్,ఎస్సై గంగారపు కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ లను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం తో పాటు ఇనుగుర్తి అభివృద్ధి కోసం,సంక్షేమ పథకాలు అర్హులకు వేగంగా అందించే విధంగా సమిష్టి కృషి చేద్దామని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్, ముజిబ్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విశ్వంభర, బషీర్ బాగ్:**



టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ ప్రెసిడెంట్ మర్రం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేష్, కోశాధికారి సత్యనారాయణ గౌడ్ లకు టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్ లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయంతి రెడ్డి, ప్రియదేవ్ ఠాకూర్, సుదర్శన్, శివ, అరుణ జ్యోతి, మిర్జా, అనిల్, అక్బర్, పరమేశ్, దామోదర్, మధు, రవి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 252తో జర్నలిస్టులకు అన్యాయం

**విశ్వంభర,సిద్దిపేట:**



కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 252జీవోతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరగనుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) నాయకులుఆవేదన వ్యక్తంచేశారు. జీవోను నిరసిస్తూ.. పాత విధానాన్నే కొనసాగించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి గురువారం సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ డెస్క్ జర్నలిస్ట్‌లు, రిపోర్టర్లకు వేరువేరుగా కార్డులు అందజేయడం సరికాదన్నారు. ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డులను కూడా తగ్గించే కుట్ర చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు పెద్దపీట వేసి వారికి రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలను అందించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ సర్కార్ అక్రిడిటేషన్ కార్డులను 13వేలకు తగ్గించడం దారుణమన్నారు. బీఆర్ఎస్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. తమ పార్టీ జర్నలిస్టుల తరుపున ప్రభుత్వంతో పోరాటం చేస్తుందని చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు గందె నాగరాజు, నాయకులు నిమ్మ అశోక్, జర్నలిస్టులు కట్ట నవీన్, ప్రసాద్, ప్రభాకర్, సుదర్శన్, దుబ్బాక జర్నలిస్టులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ

**విశ్వంభర,మహబూబాబాద్:**



జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం ఆదేశాల మేరకు ముందస్తు సమాచారంతో ఇప్పటికే సూచించిన బడిన కేంద్రాలలో అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేయబడడం జరిగింది, కేసముద్రం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ,ఆగ్రోస్ ద్వారా క్యాంపు తండా, దానసరి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వెంకన్న తహసిల్దార్ వివేక్, సంబంధిత అధికారులు యూరియా పంపిణీ చేయడం జరిగింది,పెద్దవంగర, గార్ల, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ, లు మరిపెడ మండల కేంద్రంలో యూరియా పంపిణీ చేయడం జరిగింది మరిపెడ ఏడిఏ విజయ్ చందర్, సంబంధిత అధికారులు రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా ను పరిశీలించారుయూరియా పంపిణీ కోసం వచ్చే రైతుల కోసం తగిన ఏర్పాట్లు ఇప్పటికే ఏర్పాటు చేశారు, కలెక్టరేట్ నుండి అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తు సమాచారాలతో లోకల్ వాట్సాప్ గ్రూపులు కార్డుల సిస్టం ద్వారా పకడ్బందీగా యూరియా పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు,జిల్లాలో ప్రస్తుత యూరియా అందు బాటులో ఉందని ఇంకా అవసరంఉన్న యూరియాను ముందస్తునే చర్యలు తీసుకొని యూరియాను సరఫరా చేయుటకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రకారం ముందుకు సాగుతున్నారు.

## మృతు రాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**విశ్వంభర, రామన్నపేట:**



యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట పట్టణ కేంద్రంలో కాలే రవికుమార్, బండారు యాదమ్మ మృతిచెందగా పూలమాలేసి నివాళులర్పించి 15000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన రామన్న పేట మేజర్ గ్రామపం చాయతీ సర్పంచ్ గరికసత్యనారాయణ,వారితో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరు ద్దిన్, ఉపసర్పంచ్ మోటేరమేష్, వార్డు సభ్యులు, మండల సీనియర్ నాయకు లు జినకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, బొడ్డు సాలయ్య , జెల్ల వెంకటేశం, ఎండీ అక్రమ్, గొలుసుల ప్రసాద్ కొమ్ము రామ స్వామి, గట్క నవీన్ కోట సు ధాకర్, బొడ్డు సురేందర్, లెంకల ప్రవీణ్, రాపోలు ఉపేందర్,శేఖర్, ఉపేందర్, పల్లపు రవి, బుర్రి రవి, ఉదయ్, జానీ, అజర్, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

## పిల్లలకు విషం ఇచ్చి తల్లి ఆత్మ హత్య

**విశ్వంభర, కల్వకుర్తి:**





నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో బుక్ సెంటర్ నిర్వహిస్తున్న భీంశెట్టి ప్రకాష్ (47) గత నెల రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందాడు. భర్త మృతిని తట్టుకోలేక భార్య భీంశెట్టి ప్రసన్న (38) గురువారం మధ్యహ్నం ఇద్దరు పిల్లలు కూతురు మేఘన (13) కుమారుడు అశ్రీత్ రాం (15) కు అన్నంలో విషం కలిపి పిల్లలకు తినిపించి ఆమె కూడా తినేసింది. ఆమె తమ్ముడు ఇంటికి వచ్చి తల్పులు తీయగా మతిస్థిమితం లేని దిశలో పడి ఉన్నారు ఇది గమనించి హుటా హుటినా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి తల్లి కూతురు మృతి చెందారు. కుమారుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.